క్లుప్తంగా

ఎమ్మెల్సీ కవితకు నాయకుల స్వాగతం



డిచ్‌పల్లి: జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆదివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. రెడ్కో మాజీ చైర్మన్ ఎస్‌ఏ అలీం, పార్టీ మండల నాయకులు శక్కరికొండ కృష్ణ, అనిల్‌రావు, తెలంగాణ శంకర్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ రూరల్: కంజరలోని గురుకుల పాఠశాలలో 5 నుండి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయలలిత ఆదివారం పేర్కొన్నారు. 2024–25 విద్యాసంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 5వ తరగతికి అర్హులని తెలిపారు. 5వ తరగతికి కామన్ ఎంట్రెన్స్ ద్వారా ప్రవేశాలు ఉంటాయన్నారు. 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు.

ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల చౌరస్తాలో పటాకులు కాల్చారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి

నిజామాబాద్ సిటీ: రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్‌టీయూలు ఈనెల 18న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విలీనం కానున్నాయని, ఐక్యత సభకు కార్యకర్తలు తరలి రావాలని నాయకుడు భూమయ్య కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 1978లో గౌహతిలో ఐఎఫ్‌టీయూ ఉన్నతమైన రాజకీయ లక్ష్యంతో, విశాల కార్మిక క్షేత్రంలో ఆవిర్భవించిందని నాటి నుంచి కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సమశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు కార్మిక వర్గపు మౌలిక లక్ష్యాలను విస్మరించి వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో బీడీ, ఆటో, హమాలీ కార్మికులు లక్షలాది మంది ఉన్నారని వీరికి సమగ్రమైన హక్కులు కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అనురాధ, సుప్రియ, మోహన్, రాజు, నర్సింగరావు, శంకర్, సుధాకర్, బాలయ్య పాల్గొన్నారు.

చక్రం గుడిలో వసంతోత్సవం



నిజామాబాద్ రూరల్: నగరంలోని బ్రహ్మపురిలో ఉన్న చక్రం గుడిలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం వసంతోత్సవంతో పాటు స్వామి వారికి ఉజ్వల సేవ చేపట్టారు. ఆలయంలో స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు నాని, నాగరాజు స్వామి, రఘురాం, భక్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో యజ్ఞం



జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఆదివారం వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకం, మంగళస్నానం, యజ్ఞ పూజలు నిర్వహించారు. వేద పండితుడు సుదర్శన చారి ఆధ్వర్యంలో యజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమికిశేఖర్, ప్రకాశ్, రమేశ్, గంగమోహన్, రాజేశ్, వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



గాజులపేట్‌లో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీసీ సెల్ నాయకులు



గాజులపేట్‌లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో..



మంచిప్పలో..



గాజులపేట్‌లోని వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న స్వయం సేవకులు

యువతకు స్ఫూర్తి వివేకానందుడు

- స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో వక్తలు
- ఘన నివాళులు అర్పించిన ఇందూరు ప్రజలు



ఏబీవీపీ ఆధ్వర్యంలో..



పీఆర్టీయూ ఆధ్వర్యంలో..

సాక్షి నెట్‌వర్క్: యువతకు స్ఫూర్తి వివేకానందుడు అని పలువురు వక్తలు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల స్వచ్ఛంద సంస్థ సభ్యులు, యువజన, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు వివేకానంద చిత్రపటం, విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్‌లో వివేకానంద చిత్రపటానికి బార్ అసోసియేషన్ సభ్యులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని పలువురు కొనియాడారు. గాజుల్‌పేట్‌లోని వివేకానంద విగ్రహానికి అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా పూలమాల వేసి నివాళి అర్పించారు. వివేకానంద జయంతి సందర్భంగా గూపన్‌పల్లిలో ఉన్నో రామకృష్ణ ధ్యాన మందిరంలో ఖేలో ఇండియా విలువిద్య శిక్షకుడు మద్దుల మురళిని సంస్థ సభ్యులు, జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తన్న సన్మానించారు. రెడ్‌క్రాస్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రామకృష్ణ రక్తదానం చేశారు. యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్ నిజామాబాద్ విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట్ శివకుమార్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నాందేవాడ పథ సంచలన్ నిర్వహించారు. గాజులపేటలోని వివేకానందుడి విగ్రహానికి స్వయం సేవకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామాల్లో చిన్నారులకు నోట్‌బుక్స్ అందజేశారు.



డిచ్‌పల్లి మండలం రాంపూర్‌లో..



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి ఆధ్వర్యంలో..



విలువిద్య శిక్షకుడు మురళిని సన్మానిస్తున్న అధికారులు



ధర్పల్లిలో..



జక్రాన్‌పల్లి మండలం పడకల్‌లో..



సిరికొండ మండలం చీమన్‌పల్లిలో..



రెడ్‌క్రాస్‌లో రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు

మహిళలకు ముగ్గుల పోటీలు



ఆర్మూర్‌లో విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న క్షత్రియ సమాజ్ సభ్యులు



పోతంగల్‌లో..



బోధన్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్/ రుద్రూర్/ బోధన్: ఆర్మూర్ పట్టణంలో క్షత్రియ సమాజ్, యువజనసమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి ప్రకాశ్, బారడ్ గంగామోహన్, క్షత్రీయ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, యువజన సమాజ్ సభ్యులు పాల్గొన్నారు. మామిడిపల్లిలో క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్షత్రీయ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు ఖాందేశ్ సుదర్శన్, నందకిశోర్, సభ్యులు పాల్గొన్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని బాలాజీ మందిరంలో సంక్రాంతిని పురస్కరించుకుని స్వామి వివేకానంద యూత్ సభ్యులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో సీతాలే మోహన్, దశరథ్, దత్తు తదితరులు పాల్గొన్నారు. బోధన్ పట్టణం రాకాసీపేటలోని గౌడ్స్ కాలనీ వాసులు, భజరంగ్ దళ్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వేమూరి లక్ష్మి, శ్యాంసుందర్, రాజేశ్వర్, ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్, యేశాల గంగాధర్, బర్ల పద్మ, నాగన్న, రేణుక, సునీత, సావిత్రి, లక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానికి ఘన నివాళి



పెర్కిట్: అంకాపూర్‌లో ఆదివారం దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు గ్రామ రైతులు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కె వినోద్‌రెడ్డి, సీనియర్ రైతులు గంగారాం, చిన్నయ్య, భూమన్న, లస్మన్న, రాజన్న, భాజన్న, భూమన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



మాక్లూర్: యాదవ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని మండంలోని బోర్గాం(కె)లో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె సంజీవ్, గౌరవ అధ్యక్షుడిగా మెడిద గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లి రాజేశ్వర్, ఉపాధ్యక్షుడిగా ఊరడి మల్లేశ్, సలహాదారులుగా గోవూరు ఒడ్డెన్న, నర్సయ్య, కోశాధికారిగా నగేశ్, మండల యువజన విభాగం అధ్యక్షుడిగా సుమన్, ప్రధాన కార్యదర్శిగా ఎం రవి ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను నాయకులు, సంఘ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఉన్న హనుమాన్ మందిర ఆలయ కమిటీ, జర్నలిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా పుప్పాల శివరాజ్, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా రాజేందర్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులను, సభ్యులను కాలనీ వాసులు సన్మానించారు.

క్రీడాదుస్తుల వితరణ

బాల్కొండ: మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన కేకే ట్రావెల్స్ అధినేత అబ్దుల్ కలీం గ్రామంలో కబడ్డీ క్రీడాకారుల కోసం క్రీడా దుస్తులను ఆదివారం అందజేశారు.కార్యక్రమంలో పోలపల్లి లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శివ, నర్సయ్య, గంగాసాగర్ పాల్గొన్నారు.

సాయిలు ఆశయాలను కొనసాగిద్దాం

నిజామాబాద్ సిటీ: రైతాంగ, కార్మిక ఉద్యమాల కోసం పోరాడిన శావులం సాయిలు ఆశయాలను కొనసాగిద్దామని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. నగరంలోని కోటగల్లిలో ఉన్న ఎన్‌ఆర్ భవన్‌లో సాయిలు 29వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాయిలు రైతు కూలీలను ఐక్యం చేసి సమస్యలు, రైతు కూలీరేట్ల పెంపునకై అనేక ఉద్యమాలు చేశారన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూముల పోరాటంలో, నిజాంసాగర్ నీటి కోసం జరిగే పోరాటంలో ముందున్నాడని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నీలం సాయిబాబా, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, దేవిక, రమేశ్, రాజు, శంకర్, సాయిలు, గణేశ్ పాల్గొన్నారు.

సన్మానం



నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రాంతీయ రవాణా సంస్థ అథారిటీ సభ్యుడిగా నియమితుడైన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజానరేందర్‌గౌడ్‌ను ఆదివారం జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పండర్ దిగంబర్ జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



నిజామాబాద్ రూరల్: సంక్రాంతి సెలవుల్లో ఇళ్లకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ ఆరిఫ్ సూచించారు. ఆదివారం ముబారక్‌నగర్ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలకు సెలవుల ఉన్నందున సొంత గ్రామాలకు, విహారయాత్రలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారు పక్కన ఉండే ఇంటివారికి లేదా స్థానిక పీఎస్‌లో సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. జీపీఆర్‌ఎస్ ద్వారా రాత్రివేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసు సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,000	వెండి(కిలో)	94,500
22 క్యారెట్స్	74,000		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	70	100	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	60	100	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	70	100
మెంతికూర	25	50	చామగడ్డ	50	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	డాకుమహారాజు(తెలుగు)-11.00.1.45. 4.40.7.30.10.20
స్క్రీన్-2	గేమ్ ఛేంజర్(తెలుగు)-1.00.4.10. 7.20.10.30
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)- 11.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గేమ్ ఛేంజర్(తెలుగు)-11.00 2.30 6.00 9.30
స్క్రీన్-2	డాకు మహారాజు (తెలుగు)- 10.05. 1.15.4.25.7.35.10.45
స్క్రీన్-3	డాకు మహారాజు(తెలుగు)- 11.50. 3.00.6.10.9.20
స్క్రీన్ -4	గేమ్ ఛేంజర్(తెలుగు)- 11.40.3.10. 10.45 ; పుష్ప-2(తెలుగు)- 6.40
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	గేమ్ ఛేంజర్(హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వేల్పూర్: మానవాళికి శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని మహా పిరమిడ్ ట్రస్టు ప్రధాన సలహాదారుడు కె సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పడగల్‌లో ఆదివారం పీఎస్‌ఎస్‌ఎం నవనాథపురం ఆధ్వర్యంలో నిర్వహించిన అహింసాయుత మహాకరుణ శాకాహార ర్యాలీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మానవులందరూ ఆనందంగా, ఐశ్వర్యంగా ఉండాలంటే ప్రతిరోజు ధ్యానం చేయాలని, శాఖాహారం భుజించాలన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సాయి కృష్ణారెడ్డి, తిరుమల గంగారాం, బావయ్య, బొడ్డు దయానంద్, లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, అమరవాజ శ్రీనివాస్, రాగ ప్రభాకర్, మల్లయ్య, బాలసాయన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజ్ఞాన విహారయాత్రకు కుకునూర్ విద్యార్థులు



వేల్పూర్: మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంక్రాంతి సెలవుల్లో విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. ఇందులో భాగంగా ఆదివారం ప్రఖ్యాత రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. వేయి స్తంభాలగుడి, భద్రాచలం, ద్వారకతిరుమల, అన్నవరం, సింహాచలం, అరకు, బొర్రాగుహలు, కైలాసగిరి, విశాఖపట్టణం, విజయవాడ ప్రాంతాలను సందర్శించి అక్కడి చారిత్రక, సైన్స్‌కు సంబంధించిన వైజ్ఞానిక విశేషాలు విద్యార్థులకు తెలుపుతామని హెచ్‌ఎం హరిచరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పఠాని గంగాధర్, రవీందర్, చరణ్‌దాస్, మల్కన్న, శ్రీధర్‌రావు, అపర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత

వేల్పూర్: జాన్కంపేట్‌లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బంగాళి రవి కుటుంబానికి ధర్పల్లి మండలం కొరట్‌పల్లి గ్రామస్తులు ఆదివారం రూ. లక్ష ఆర్థికసాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన రవి మరణించడంతో భార్య, ముగ్గురు కుమార్తెలు ఆధారం కోల్పోయారు. దీంతో వారికి బాసటగా నిలవాలని కొరట్‌పల్లిలో తలారి మహేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు విరాళాలు సేకరించి అందజేశారు.

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు వేణుబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వీరిది పేద కుటుంబ కావడంతో మండల కేంద్రానికి చెందిన సీతలే రమేశ్ విరాళాల ద్వారా సేకరించిన రూ. 21వేలను బాధిత కుటుంబానికి ఆదివారం అందచేశారు. కార్యక్రమంలో గంట్ల విఠల్, సూదం నవీన్, పి సాయిలు పాల్గొన్నారు.

ఆలూర్‌లో..

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలోని పలు బాధిత కుటుంబాలకు మా ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రాంచందర్, మెడికల్ స్వామి, గాండ్ల రమేశ్, డాక్టర్ అరుణ్, నారాగౌడ్, మల్లేశ్, లక్ష్మణ్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన రైతులు

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామ రైతులు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య శిక్షణ సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌కు రైతు శిక్షణకు తరలివెళ్లారు. వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు, అధిక దిగుబడినిచ్చే వంగడాలు, నూతన సాగు యంత్రాల గురించి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా రాష్ట్రపతిభవన్‌ను సందర్శించారు. కిసాన్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, గుడాల మోహన్, లింగేశ్వర్, రంగారెడ్డి, రజినీకాంత్, భోజన్న, సాయిరాం, రాజేందర్, మోహన్, రైతులు ఉన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

ఎడపల్లి: మండలంలోని కుర్నాపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయ నిర్మాణానికి బీజేపీ జిల్లా నాయకుడు కందగట్ల రాంచందర్ ఆదివారం రూ.20 వేల నగదును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాయిని లక్ష్మణ్ గౌడ్, కట్కం సుధాకర్, సురేశ్ సింగ్, బాలరాజ్ గౌడ్, గంగాధర్, దేవేందర్ సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



బోధన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని మహారాష్ట్ర జగద్గురు రామానందచార్య మహరాజ్ దక్షిణ పీఠం నాణిదాం సంస్థాన ప్రతినిధులు అన్నారు. ప్రతి ఏడాది జనవరి 4 నుంచి 19 వరకు వార్షిక రక్తదాన మహాయజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం బోధన్ ప్రభుత్వాస్పత్రిలో నరేంద్రాచార్య భక్తులు రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు భక్తులు రక్తదానం చేయగా సంస్థానం ప్రతినిధులు వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చిదుర ప్రదీప్ గుప్తా, సంస్థానం ప్రతినిధులు సుష్మిత, మనోజ్, సురేశ్, సాయి కిరణ్ పాల్గొన్నారు.